భారీ వర్షాలు నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

అంతరాయాల పర్యవేక్షణకు కాల్ సెంటర్ల ఏర్పాటు : ఏపీఎస్పీడీసీఎల్ సీఎండి కె. సంతోష్ రావు

విశాలాంధ్ర – తిరుపతి: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే అంతరాయాలను పర్యవేక్షించడానికి సర్కిల్ కేంద్రాల్లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/టెక్నికల్ నియంత్రణలో ఈ పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఉన్న టోల్ ఫ్రీ నెంబరు: 1912 కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యే వరకు 24- 7 ఈ పర్యవేక్షణా కేంద్రాలు పని చేస్తాయని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు /నియంత్రికలు దెబ్బతినడంతో పాటు ఇతర విద్యుత్ సరఫరా సంబంధిత సమస్యలను పరిష్కరించు కునేందుకు ఆయా సర్కిల్ పరిధిలో ఈ క్రింది నంబర్లను సంప్రదించవలసిందిగా వినియోగదారులకు సూచించారు. నెల్లూరు: 94408 17468,తిరుపతి: 9440817412, కడప: 94408 17440, అనంతపూర్: 94910 67446 ,కర్నూలు: 73826 14308.

1.91 కోటతో గురుకుల పాఠశాల అదనపు గదులు

ప్రారంభించిన మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర–చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు లోని డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ గురుకుల విద్యాలయం లో నూతనంగా ఒక కోటి 91 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన అద నపు తరగతి గదులను శుక్రవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున లాంఛనంగా ప్రారంభించారు. గూధూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు ఆధ్వ ర్యంలో ప్రారంభోత్సవం జరిగింది. నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ , యంయల్ సిలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మేరిగ మురళి, స్వచ్ఛాంధ్ర చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మ, సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి ఆర్డీవో కిరణ్ కుమార్, డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి, డిసివో విజయ భారతి , ప్రిన్సి పాల్ మీరాసాహెబ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలియజేశారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ చాంబర్లో శుక్రవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికుల యూనియన్ నాయకులతో సమావేశమైన కమీషనర్ హరిత మాట్లాడుతూ కార్మికులకు అవసరమైన వస్తువులన్నిటిని ఇవ్వడం జరుగుతుందని, శానిటేషన్ కి ఇబ్బంది కలగకుండా తిరుపతి నగరం శుభ్రంగా ఉంచేలా పారిశుద్ధ కార్మికులు పనిచేయాలన్నారు. కార్మిక నాయకులు సూచించిన కొన్ని విషయాలపై కమిషనర్ స్పందిస్తూ చెత్త సేకరణ ఆటోలను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయిస్తామని, చెత్తను సేకరించే ప్రతి ఒక్క ఆటోకు కావలసిన డ్రైవర్ని నియమించడం జరుగుతుందని తెలియజేశారు. ఆరోగ్య అధికారి హరికృష్ణకు సూచనలు చేస్తూ పారిశుధ్య కార్మికులకు అవసరమైన రేడియం జాకెట్లను, బూట్లను, గ్లౌజులను, ఇతర వస్తువులను వెంటనే ఆర్డర్ చేసి తెప్పించి వారికి ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఇటీవల ఇండోర్ కార్పొరేషన్ కి వెళ్లి వచ్చిన కార్మికులతో ఒక డెమో ఇప్పించేలా ఏర్పాట్లు చేయించాలని డిఈ విజయకుమార్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసారు. పారిశుద్ధ కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు ఎప్పటికప్పుడు తెలియజేస్తే, ఆ సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేందుకు తగిన చర్యలను తీసుకుంటామని కమిషనర్ హరిత ఐఏఎస్ వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డిఈ విజయకుమార్ రెడ్డి, శానిటేషన్ సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి, మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల యూనియన్ నాయకులు తులసేంద్ర, మదన్ మోహన్ రెడ్డి, దొరస్వామి పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం రీసర్వే

విశాలాంధ్ర - ఏర్పేడు : హెలికాప్టర్ ద్వారా రీ సర్వేపై ఆర్ వి అసోసియేట్ ఆర్కిటెక్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ డైరెక్టర్ బీవీ రెడ్డి ఐ ఐ టీ విద్యార్థులకు ఏరియల్ సర్వే ద్వారా జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం రీసర్వే లో వినియోగించడం పై ఉపయోగాలు వివరించారు. ఏరియల్ సర్వే పై అవగాహన కల్పిస్తూ తిరుపతి ఐఐటి విద్యార్థులకు భూ సమగ్ర సర్వేలో ఏరియల్ సర్వే ఏ విధంగా చేస్తారు దాని ఉప యోగాలు ఏమిటో అవగాహన సమావేశం నిర్వహించారు. ఆర్ వి అసోసియేట్ ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ ప్రతినిధులు ఏరియల్ సర్వే డెమో ఇచ్చారు. ఏర్పేడు లోని తిరుపతి ఐఐటి విద్యాసంస్థలో విద్యా ర్థులకు సమగ్ర సర్వే విధానంలో ఏరియల్ సర్వే ఏ విధంగా నిర్వహిస్తారు, వాటికి ఎలాంటి టెక్నాలజీ వినియోగిస్తున్నారు, ఏరియల్ సర్వే డేటా ఏ విధంగా వినియోగించుకోగలరు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జగనన్న శాశ్వత భూ హక్కు మరియు సంరక్ష పథకం కింద చేపట్టిన సర్వేలో భాగంగా తిరుపతి జిల్లాలో 12 మండలాల్లో ఏరియల్ సర్వే ద్వారా భూ వివరాలు సేకరించారు. ఈ విధానంపై ఐఐటీ విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఐఐటీ డైరెక్టర్ సత్యనారా యణ అభ్యర్థన మేరకు ఆర్ వి అసోసియేట్ ఆర్కిటెక్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ డైరెక్టర్ బీవీ రెడ్డి ఐ ఐ టీ విద్యార్థులకు ఏరియల్ సర్వే పై అవగాహనకు అంగీకరించి, ఐఐటి ప్రాంగణంలో హెలికాప్టర్ ద్వారా భూ సర్వే ఎలా నిర్వహిస్తారు అని డెమో ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ పంచాక్షరి, డాక్టర్ మురళీకృష్ణ, తిరుపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రఘురామరాజు , ఆర్ వి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మా అన్నయ్యను ఆదరించండి: చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించి ఆదరించాలని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కోరారు శుక్రవారం సొరకాయల పాళ్యెం సచివాలయం పరిధిలోని కమ్మపల్లి పంచాయతీ పాపారెడ్డికండ్రిగలో గడప గడపకు మన హర్షిత్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు సంక్షేమ బావుటా బుక్ లెట్ ను పంచారు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు ప్రతి ఇంటికి వెళ్ళి అప్యాయంగా పలకరిస్తూ, రెండు పర్యాయాలు మా నాన్నగారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని చంద్రగిరి శాసనసభ్యులు గా గెలిపించి నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారు అందుకు కృతజ్ఞతగా నియోజకవర్గాన్ని అన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించారు అదే బాటలో అన్నయ్య కూడా నడుస్తారని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతారు న్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి, ఎంపిటిసి ఎద్దుల రాజేష్,కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దువ్వూరు మహేంద్ర రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు పాలపర్తి బాబు యాదవ్,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు నీలకంఠ చౌదరి, నల్లందుల సుధాకర్ రెడ్డి,భాస్కర్ యాదవ్, యస్ యస్ కోటి యాదవ్, లక్ష్మి పతిరెడ్డి, వెంకటేష్ నాయుడు, ప్రతాప్ , నరేష్,నడవలూరు రామిరెడ్డి, ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు,ఇ ఓ పి ఆర్ డి దేవిక,ఎపియం రాధమ్మ, గ్రామ, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

చేనేత ఆత్మీయ సత్కారాలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గూడూరు : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగస్టు 8వ తేదీన కడప ప్రెస్ క్లబ్ లో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత చౌడం సూరిబాబు అధ్యక్షతన నిర్వ హిస్తున్న చేనేత ఆత్మీయ సత్కారాలు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం గూడూరు రెండవ పట్టణంలో చేనేతలు కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పముజుల రాధ, కృష్ణయ్య, పముజుల సదా శివ రావు, కొండా శేఖర్, సురేఖ, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్ర యాదవ్‌ను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర -తిరుపతి: పులిచెర్ల మండలం కల్లూరు సమీపంలోని పాళెం రోడ్డు వద్ద భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ను పోలీసులు అడ్డుకున్నారు. భారత చైతన్య యోజన పార్టీ ని స్థాపించిన తర్వాత తొలిసారిగా పుంగనూరుకి విచ్చేస్తున్నారు. తిరుపతి రేణిగుంట విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం రామచంద్ర యాదవ్ భారీ అనుచర గణంతో పుంగనూరుకి బయలుదేరారు. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన ఉండడంతో పోలీసులు కల్లూరు సమీపంలో అడ్డుకొని చిత్తూరు పైన పుంగనూరు కి వెళ్లాలని సూచించారు. అయితే ఇందుకు అంగీకరించని రామచంద్ర యాదవ్ నా రూటు నేరుగా పుంగునూరుకేనని వేరే మార్గాలలో వెళ్ళనని రోడ్డుపై బైటాయించారు. ఆయన అనుచరులు పెద్దిరెడ్డి డౌన్ డౌన్ అంటూ పోలీసులు అధికార పక్షానికి కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలికి అడ్డుకోవడం ఏంటని పోలీసులను ప్రశ్నించారు. ఇక్కడి నుంచి నేరుగా పుంగనూరుకే వెళ్తాం కానీ మీరు అడ్డుకుంటే ఎన్ని రోజులైనా ఇక్కడే కూర్చుంటానన్నారు. చిత్తూరు డిఎస్పి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో కల్లూరు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది మోహరించారు.

డాలర్స్ సబ్సిడీ పెట్రోల్‌కు విశేష స్పందన

డాలర్స్ దివాకర్ రెడ్డికి శుభాకాంక్షలు చెప్పేందుకు తరలివచ్చిన జనం..

విశాలాంధ్ర - తిరుపతి : ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ అయినా డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి బర్తడే నీ పురస్కరించుకొని అభిమానులు, స్నేహితులు శుక్రవారం ఏర్పాటు చేసిన సబ్సిడీ పెట్రోల్ కు వాహనదారుల నుండి భారీగా స్పందనలభించింది. దివాకర్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తూ ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఎవరు ఏ సాయం కోరి వచ్చిన తాను ఉన్నానంటూ భరోసా కల్పించే గొప్ప వ్యక్తి డాక్టర్ సి. దివాకర్ రెడ్డి. దివాకర్ రెడ్డి కి వచ్చిన ఆలోచన మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచడంతో వాహనదారులకు తన వంతు ఏదో ఒకటి చేయాలనే తపనతో 112 రూపాయలు ఉన్న పెట్రోల్ లీటర్ ధరను ఆయన బర్తడే ని పురస్కరించుకొని స్నేహితులు,అభిమానులు సబ్సిడీతో వంద రూపాయలకు ఇచ్చేలా వాహనదారులకు ఏర్పాటు చేశారు. తిరుచానూరు రోడ్డులోని అర్బన్ హాట్ పక్కనున్న కేజి ఎన్ భారత్ పెట్రోల్ పంపు, చంద్రగిరి సమీపంలోని తొండవాడ వద్దనున్న శ్రీ లక్ష్మి ఫ్యూయల్స్ (నయారా)లలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సబ్సిడీ పెట్రోలు వంద రూపాయలకే చంద్రగిరి తిరుపతి నియోజకవర్గం వితరణ చేసి డాక్టర్ సి దివాకర్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. డాక్టర్ దివాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన జనం డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి. దివాకర్ రెడ్డి పుట్టినరోజులు పురస్కరించుకొని పురందర్ దాస్ కాంప్లెక్స్ లోని ఆయన ఆఫీసులో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవ ర్గాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు సన్నిహితులు భారీగా తరలివచ్చారు.

ఇంటింట తెదేపా కార్యక్రమం ప్రారంభించిన మాజీమంత్రి

విశాలాంధ్ర - వి. కోట : పలమనేరు నియోజకవర్గ పరిధిలోని వి. కోట మండలం నుండి మాజీ మంత్రి ఎన్. అమర్నాథ్ రెడ్డి శుక్రవారం గోనుమాకులపల్లి గ్రామంలో ఇంటింట తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టో బ్రోచర్ ను అందజేశారు. నియోజకవర్గంలో పార్టీ చేపట్టే కార్యక్రమాలను ఆనవాయితీగా గా మండలంలోని గోనుమాకులపల్లి గ్రామంలోని రామాలయం లో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని తిరిగి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పీఠాన్ని అధిష్టిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా వి. కోట మండలంలో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమం మొదటి రోజు పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి, వీకోట మండలం నుంచి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఏఎం సి మార్కెట్ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు మండల పార్టీ కన్వీనర్ రంగనాథన్,ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్, క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు.. ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు..

నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర- ఓజిలి: నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు ఏర్పడిందని సూళ్లూరు పేట ఎమ్మెల్యే ,టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం కురగొండ గ్రామంలో అరణి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తెలియజేశారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నాలు పథకాలు అందుతున్నాయా ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకుని సమస్యలు ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అరుణారెడ్డి, వైసిపి నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉచ్చూరు హరి రెడ్డి, రాజారాం రెడ్డి, పాదర్తి హరినాథ్ రెడ్డి, పిందూకూరు మధుసూదన్ రెడ్డి, గడి శ్రీధర్ రెడ్డి, గుంటమడుగు రఘురాం రాజు ,తాహసిల్దార్ శివరామ సుబ్బయ్య, ఏటీఎం నిర్మల, ఈవోపీఆర్డి సిరాజ్ పంచాయతీ కార్యదర్శి రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



విశాలాంధ్ర - పాకాల : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాకాల మండలంలోని లింగంపల్లి దామలచెరువు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోహిత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం అనేది రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఒక బృహత్తర కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో దామల చెరువు సర్పంచ్ సునీత, జడ్పిటిసి పద్మజా రెడ్డి , ఎంపీపీ లోకనాథం , వైస్ ఎంపీపీ నాగూర్ బీ రహీం , రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మబ్బునేని రఘుపతి ,ఎంపీటీసీ గౌతమి , ఎంపీడీవో ప్రభాకర్, అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

ఏరియల్ సర్వేపై విద్యార్థులు పట్టు సాధించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థులు మ్యాపింగ్, ఏరియల్ సర్వే, ల్యాడర్ తదితర వాటిపై పట్టు సాధించాలని ఆర్వే అసోసియేట్స్ డైరెక్టర్ బీవీ రెడ్డి పిలుపునిచ్చారు. ఐఐటీ తిరుపతిలో శుక్రవారం ఏరి యల్ సర్వే, మ్యాపింగ్, ల్యాడర్ తదితర వాటిపై విద్యార్థులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ఐఐటీ తిరుపతి నవవిష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సహకారంతో ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ కె.ఎన్ సత్య నారాయణ సూచనల మేరకు ఆర్వే అసోసియేట్స్ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భ ంగా జరిగిన సమావేశంలో బీవీ రెడ్డి మాట్లాడుతూ... సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ల్యాండ్ సర్వే, ల్యాడర్, మ్యాపింగ్ తదితర వాటిపై ఎంతో పట్టు ఉండాలన్నారు. ప్రస్తుతం ఎన్నో కొత్త టెక్నాలజీలు వస్తున్నాయని వీటిపై పూర్తిస్థాయిలో పట్టు సాధించాలన్నారు. ప్రస్తుతం దేశంలోనే అత్యంత ఖచ్చితత్వంతో మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్ లో భూ సర్వే చేస్తున్నట్లు చెప్పారు. ఈ భూసర్వేలో అత్యంత ఆధునాతన టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు చెప్పారు. తాము చేస్తున్న సర్వేను తమ విద్యార్థులకు స్వయంగా చూపించి వారికి అవగాహన కల్పించాలని ఐఐటి తిరుపతి డైరెక్టర్ సూచించడంతో వారి సూచన మేరకు తాము విద్యార్థుల కోసం ఒక రోజు ట్రైనింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇలా నేరుగా విద్యార్థులకు సర్వే విధానాన్ని, వాడుతున్న పరికరాలను గురించి చెప్పడం ద్వారా వల్ల వారు దీనిపై ఎంతో పట్టు సాధించగలరని చెప్పారు. గతంలో రోజుల తరబడి సర్వేలు చేసేవారని ప్రస్తుతం కొత్త టెక్నాలజీతో ప్రాంతాలకు ప్రాంతాలను గంటల్లోనే సర్వే చేస్తున్నారన్నారు. రోజు రోజుకు కొత్త కొత్త టెక్నాలజీ వస్తోందని దీనికి తగ్గట్లు విద్యార్థులు సర్వేపై పట్టు సాధించాలన్నారు. ఇలాంటి శిక్షణా అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐఐటి తిరుపతి నవవిష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంస్థ డైరెక్టర్ రోషన్ శ్రీవాత్సవ్ సంస్థ గురించి ఆన్లైన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మురళీకృష్ణ, రామకృష్ణగౌర్తి, పంచ్చావరమ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే మొదటి ప్రాజెక్టు: విద్యార్థులను హెలికాప్టర్ వద్దకు తీసుకెళ్లి సర్వే గురించి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు రక్షా పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా హెలికాప్టర్ ద్వారా ఖచ్చితమైన సర్వేను చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఎన్నో ప్రాజెక్టులు చేసినప్పటికీ ఈ స్థాయిలో మొదటి నుంచి చివరి వరకు భూ సర్వే చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. దాదాపు తిరుపతి జిల్లాలో సర్వే పూర్తికావస్తోందని ఇప్పటికే తమ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లాల్లో పూర్తిచేశామని తిరుపతి జిల్లాలో కూడా అతిత్వరలో పూర్తిచేస్తున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయితే భవిష్యత్తులో భూ సమస్యలు వచ్చే అవకాశం దాదాపు ఉండదన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చునని చెప్పారు. ఏదైనా హద్దులు కూడా ఒక చిన్నసెల్ ఫోన్, కంప్యూటర్ ద్వారా ఎవరైనా ఎక్కడ నుంచి అయినా సర్వే పరిశీలించుకోవచ్చునన్నారు. ఈ సర్వే పూర్తయిన వెంటనే ప్రతి ఒక్కరికీ వారి భూ హద్దులను రికార్డుల రూపంలో ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. దీని వల్ల రైతులకు ఎంతో గాను ఉపయోగం ఉంటుందని ప్రభుత్వానికి కూడా ఏ ప్రాంతంలో ఎంత మేరకు భూమి ఉంది, వినియోగం తదితర వాటిపై వివరాలు అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించే కాకుండా దేశంలో వివిధ విభాగాలకు ఈ డేటాను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఐఐటీ తిరుపతి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ రామకృష్ణ గౌర్తి ఐఐటి తిరుపతి నవవిష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సంస్థ గురించి వివరించారు. హబ్ ఆధ్వర్యంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని నాలుగు విభాగాల్లో అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి అవినీతిపై సత్యప్రమాణం చేసిన కుమార్ రాజారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతికి అంతం లేదని జెడ్పీటీసీగా తన రాజకీయ జీవితం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు వేల కోట్లు సంపాదించి అవినీతి సొమ్ముతో వైకాపా ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకుంటున్న తమ టిడిపి నాయకులు పై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని టి.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొక్కల కుమార్ రాజారెడ్డి శుక్రవారం తీవ్రస్థాయిలో చెవిరెడ్డి పై ధ్వజమెత్తారు. రెడ్డివారి పల్లెలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపించడంతో ఆయన తీవ్రంగా స్పందించారు. మరుసటి రోజు ఎం.కె.ఆర్.ఆర్ పత్రికా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతిని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. చెవిరెడ్డి తన రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి అక్రమాలు చేయలేదని వారం రోజుల్లో సత్యదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రమాణం చేయాలన్నారు అలా చేయని పక్షంలో తాను శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి అక్రమాలు చేసినట్టు ప్రమాణం చేస్తానని సవాల్ విసిరారు. తన సవాలను స్వీకరించి సత్య ప్రమాణం చేయని చెవిరెడ్డికి తాను తెలిపినట్లు శుక్రవారం చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార రాజారెడ్డి తెదేపా నాయకులుతో వెళ్ళి సత్య ప్రమా ణం చేసారు. దదీనిని బట్టి తుడా చైర్మన్‌గా, టీటీడీ ఎక్స్ అఫిషియో మెంబర్ గా, ప్రభుత్వ విప్ గా, ఎమ్మెల్యేగా అవినీతిలో మునిగి తేలుతున్నారని ఘాటుగా విమర్శించారు. అవినీతికి పాల్పడుతున్నాడు కాబట్టే ఎమ్మెల్యే సత్య ప్రమాణానికి రాలేదని భావిస్తున్నామన్నారు.ఎమ్మెల్యే అవినీతి, అక్రమాల నుంచి చంద్రగిరిని రక్షించాలని అమ్మవారిని తెదేపా నాయకులు ప్రార్థించారు. అవినీతి సొమ్ముతో ఎమ్మెల్యే చెవిరెడ్డి చంద్రగిరి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి శ్రీ కోటిరెడ్డి ఆరోపించారు. అమ్మవారు కళ్లు తెరిచి అవినీతిని అంతమొందిం చాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే సోదరుడు చెవిరెడ్డి రఘునాథ్ రెడ్డి సహజ వనరులను దోచేస్తున్నది వాస్తవం కాదా అన్నారు.స్వర్ణముఖి పరిసరాల్లో 20 అడుగుల వరకు ఇసుకను అక్రమంగా తరలి స్తూ రైతుల నోళ్లు కొడుతున్నారని ఓ పత్రికను అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలపై కట్టుకథలు అల్లుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వీరపల్లి హేమాంబరధరరావు, మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్‌బాషా, జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు మన్సూర్, ధనంజయ రెడ్డి, గిరిధర్ రెడ్డి, నాయుడమ్మ, సింగు సుధా, వల్లూరు శ్రీకాంత్, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంకాలమ్మకు వెండి వడ్డాణం బహూకరణ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండు సమీపంలోని పీవీ రోడ్డులో వెలసిన అంకాలమ్మ అమ్మవారికి ఏర్పేడు మండలం పాగాలి గ్రామానికి చెందిప పట్నం మన్నెమ్మ, పెంచుల నారసింహులు రెడ్డి, సరోజ, మల్లీశ్వరి, అంకిరెడ్డి, విజయ్ కుమార్, నాగరాజు, కాశీ రెడ్డి, లక్ష్మణ రెడ్డి అనే భక్తులు శుక్రవారం 169 గ్రాముల వెండి వడ్డాణం బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ వెండి వడ్డాణం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఏబీవీపీ బంద్ విజయవంతం

విశాలాంధ్ర - గూడూరు : ఏబీవీపీ గూడూరు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాల బంద్ నిర్వహించారు. అందులో భాగంగా గూడూరు పట్టణంలో పలు జూనియర్ కళాశాలలను ఏబీవీపీ నాయకులు మూసి వేశారు. గూడూరు పట్టణంలోని ఎస్కెఆర్ జూనియర్ కళాశాల వద్ద నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు చిన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కార్పొరేట్ బ్రాండ్ పేరుతో జూనియర్ కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న 2000 పైగా లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని కళాశాలలో ప్రాక్టికల్స్ నిర్వహించేలాగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అనుమతి లేకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, పై సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించామని ఆయన తెలియజేశారు వెంటనే ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారానికి స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి శివశంకర్, ఏబీవీపీ నాయకులు కృష్ణ, నవీన్, పవన్ ప్రదీప్, అల్తాఫ్, తౌహిద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ ఫుట్ బాల్ బాలబాలికల జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర - పలమనేరు : జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల జట్టును శుక్రవారం స్థానిక ప్రభుత్వ వర్రా చెన్నారెడ్డి డిగ్రీ కాలేజ్ మైదానంలో ఎంపిక చేశారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 70 మంది పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్య దర్శి ఎస్. కిషోర్ మాట్లాడుతూ. ఇక్కడ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు జోనల్ స్థాయిలో తిరుపతి నందు జరిగే పోటీలలో పాల్గొంటారని తెలియచేశా రు.ఈ కార్యక్రమంలో కోశాధికారి డా.ఎం.పవన్ కళ్యాణ్ ,డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ విజయ్ శేఖర్ రెడ్డి,యచ్.ఎం. శంషీర్, పీడీలు అల్తాఫ్,మురళీధర్, అజీమ్,పవన్,కిరణ్,డిగ్రీ కాలేజ్ పీడీ విక్కీ,అయ్యప్ప ,జ్యోతి లక్ష్మి లు పాల్గొన్నారు.జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు హేమంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.బాలురు జట్టు:నుంచి అలెన్, తకిబ్,అఫ్రీన్ ,సాయి కిరణ్, సింహాద్రి,తనాయ్,ఏసు ప్రభు,యస్వంత్,వరుణ్, లక్ష్మణ్,నాయీమ్, గౌతమ్ ,ఉస్మాన్,రాము, వెంకటనారాయణ ,జాస్వాన్, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీ డైకీపరిశ్రమ వితరణతో ప్రభుత్వ పాఠశాలలో తరగతి గది నిర్మాణం

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీలోని డైకీ అల్యూమినియం ఇండియా లిమిటెడ్ పరిశ్రమ వితరణతో సత్యవేడు మండలం రామచంద్రపురం మండలపరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన తరగతి గది నిర్మించారు. ఆ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 20.50 లక్షల రూపాయల వ్యయంతో తరగతి గది, మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు తరగతి గదిలో స్టూడెంట్ డెస్కులు, బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో తరగతి గది, ఇతర వసతుల కొరత వుండ డంతో, శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో డైకీ పరిశ్రమ యాజమాన్యం ఈ వితరణకు ముందుకొ చ్చింది.పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డైకీ మేనేజింగ్ డైరెక్టర్ ఫుజివారా తొషియుకి లాంఛనంగా నూతన తరగతి గదిని పాఠశాల ప్రధానోపాధ్యా యులకు అందజేశారు.ఇది తమ కంపెనీ చేపట్టిన మొట్టమొదటి సీఎస్సార్ కార్యక్రమంగా పేర్కొన్న ఆయన,శ్రీసిటీ ఫౌండేషన్ తో కలసి పరిసర ప్రభుత్వ పాఠశాలలలో విద్యా వసతులు పెంచేందుకు ఈ తరహా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో డైకీ పరిశ్రమ సీఎస్సార్ చర్యలను అభినందిం చారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పని చేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, దక్కిలి, ఏర్పేడు, తడ, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

జగనన్న సురక్ష ప్రజలకు వరం లాంటిది : మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భ గనుల శాఖ మాత్యులు మున్సిపల్ పరిధిలో ఐదు రోజుల వార్డు పర్యటనలో భాగంగా రెండవ రోజు శుక్రవారం రోజున చింతల వీధి కట్ట కింద పాలెం కుమ్మర వీధి బజార్ వీధి సుబేదార్ వీధి తూర్పు పాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. మంత్రి పెద్దిరెడ్డికి ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ తమ సమస్యలను మంత్రి కి విన్నవించుకోవడం జరిగింది మరి ముఖ్యంగా మహిళలు అత్యధికంగా పాల్గొని అడుగడుగునా మంగళ హారతులతో స్వాగతం పలికారు ఇంటింటా ప్రజలతో మమేకము అవుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి అప్పుడుకప్పుడే సంబంధాధికారుల ద్వారా పరిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఒక వరం లాగా భావించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నుండి మంచి స్పందన రావడం జరుగుతున్నది అన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో ప్రజలకు కావాల్సిన 11 అంశాలు కు సంబంధించిన సర్టిఫికెట్లు జారీ చేసి అధికారులే ఇళ్లకు వెళ్లి ఇచ్చిన సందర్భం లేదన్నారు ప్రభుత్వం ప్రజలకు కాల్చిన అన్ని పథకాలు అందిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం జరుగుతున్నది అన్నారు పుంగనూరు ప్రాంతంలో ప్రజలకు తాగునీరు రైతులకు సాగునీరు అందేయడం కోసం ప్రాజెక్టులు కడుతుంటే ప్రతిపక్ష పార్టీలు కోర్టులకు వెళ్లి అడ్డుకోవడం జరుగుతున్నది అన్నారు తెలుగుదేశం పార్టీకి ఇప్పుడున్న ప్రతిపక్ష పార్టీ హోదా కూడా 2024 ఎన్నికల్లో దక్కదన్నారు సింగిల్ డిపాజిట్‌కి పరిమితం కావడం జరుగుతుందన్నారు నెలకు లేదా రెండు నెలలకు వలసవాదుగా తెలంగాణ రాష్ట్రం నుండి మన రాష్ట్రానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వచ్చి వ్యక్తిగత బూతుల పురాణం తప్ప రాష్ట్రానికి ఉపయోగపడే ఏ అంశం పైన కూడా మాట్లాడలేదన్నారు. ఈ రెండు పార్టీలకు రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలు తప్పనిసరిగా బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం పి కే యం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మున్సిపల్ చైర్మన్ హలీం భాష వార్డు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన మాయని మచ్చ

విశాలాంధ్ర - నగరి : అఖిలపక్ష పార్టీల,మరియు మైనార్టీ ,ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మణిపూర్ లో మహిళలను నగ్నంగా చేసి అత్యాచారాలు పాల్పడి హత్యలు చేసిన మానవ మృగాలను ఉరి తీయాలి. మణిపూర్ శాంతి నలకొలపాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వీరేంద్ర సింగ్ కేంద్ర హోం మంత్రి అమీషా రాజీనామా చేయాలని నినాదాలు చేశారు,దేశములో పెట్రేగిపోతున్న మతోన్మాద తీవ్రవాదం నశించాలి, ఎస్సీ ఎస్టీ మైనారిటీలపై జరిగే దాడులను ఖండించాలను,గిరిజన మహిళలను నగ్నంగా చేసి మానభంగం చేసి హత్య చేసిన మానవ మృగాలను ఉరితీయాలను కోరుతూ నగరిలో మైనార్టీ సంఘాలు, అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలతో నగరి టవర్ క్లాక్ సెంటర్లో మానవహారం నిర్వహించడం జరిగింది.గత కొన్ని రోజులుగా కొన్ని నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మహిళలను వివస్త్ర చేసి అత్యాచారం చేసి చంపుతున్న అక్కడి రాష్ట్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గుగా నిర్లక్ష్యంగా ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము, ఈ సంఘటనలో పాలు పంచుకున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేంద్ర సింగ్ రాజీనామా చేయాలని, డిమాండ్ చేశారు. మణిపూర్ లో చర్చలు పైన ఎస్సీలు పైన మైనార్టీలు పైన జరుగు దాడులను అకృత్యాలను యావత్ ప్రపంచం ఖండించాలని వారికి బాధితులకు సంఘీభావం నిలబడాలని పిలుపునిచ్చారు.మణిపూర్‌లో మేము ఒకటి రెండు తారీకు లో జరిగిన సంఘటన ముగ్గురు మహిళలను నగ్నం చేసి రెండు కిలోమీటర్లు ఊరేగించే అత్యాచారం చేసి చంపిన దుండగులను 68 రోజుల తర్వాత వీడియోలు బయట వచ్చిన తర్వాత ప్రభుత్వం మేల్కొనడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు., అయినా ఎప్పటికీ ఎవరిని అరెస్టు చేయలేదు, వంటి వాతావరణాన్ని కూడా ఇంటర్నెట్ అంతా పూర్తిగా ప్రభుత్వం బయట ప్రాంతాలకు సంబంధం లేకుండా వారి చేతిలోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య దీనికి ప్రధానం బాధ్యత ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బిరేంద్ర సింగ హోం మంత్రి అమిత్ షా నే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు కోదండయ్య ,బాబు, సరావుద్దీన్ వేలన్ భాష గోవిందస్వామి మైనారిటీ ముస్లిం పెద్దలు సంసుద్దీన్, తమీన్ , బషీర సలీం తవ్వితే జమాత్ తరపున బషీరు హర్షదు ఇబ్రహీం, బాబు బాయ్ మహమ్మద్ రఫీ మైలు స్వామి తంగమణి హర్షద్దు ఇబ్రహీం కుమారు గజేంద్ర మురళిమజీద్,అహ్మద్, నటరాజన్ మహమ్మద్ రఫీ నదుంజేయం నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు లాయర్‌పై దౌర్జన్యం

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని ఎద్దుల సంత వీధిలో నివాసముంటున్న షరీఫ్ లాయర్ పై శుక్రవారం తల్లి,మామ హత్యాయత్నానికి పాల్పడ్డారని అనంతరం దాడి చేశారని లాయర్ షరీఫ్ తెలిపారు. తనను మామ బాబూలాల్ జబ్బార్ కాపాడారని పేర్కొన్నారు. లాయర్ నిర్వహిస్తున్న షాపుపై సీసీ కెమెరాలు ఫర్నిచర్ అద్దాలను ధ్వంసం చేశారని తెలిపారు. వెంటనే అక్కడికి పోలీసులు చేరుకొని గొడవలను సద్దు మణిగించారు. పోలీసులు తనకు న్యాయం చేయాలనిలాయర్ షరీఫ్ కోరారు. ఇది తల్లి కొడుకుల మధ్య గత కొంతకాలంగా ఆస్తి పంపకాల సక్రంగా లేదంటూ గొడవలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ పోలీసుల దర్యాప్తులో నిజా నిజాలు తెలియాల్సి ఉన్నది.

మణిపూర్ ఘటనకు కేంద్రం బాధ్యత వహించాలి

విశాలాంధ్ర - పలమనేరు : మణిపూర్ ఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ డిమాండ్ చేసింది. అందులో భాగంగా శుక్రవారం ఆ సంస్థ మహిళా విభాగం మహిళలు పెద్ద ఎత్తున పలమనేరు పట్టణంలో గల అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టి బాధితులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం, అన్నపూర్ణ, హేమలత, భూదేవి ,సోము ,పార్థసారథి మాట్లాడుతూ... రోజు రేక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద మహిళలను నగ్నముగా ఊరేగించి ఆపై అత్యాచారం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అక్కడ ఓట్లు రాజకీయాల కోసం ఇరువర్గాలను రెచ్చగొట్టి ఇటువంటి అఘాయిత్యాలు జరుగుతున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమి ఎరగనట్టు వ్యవహరించడం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆరోపించారు. ఇప్పటివరకు వందల సంఖ్యలో మృతి చెంది అనేకమంది గాయాలైతే అక్కడ పాలకులు చోద్యం చూస్తూ ఉండడం దుర్మార్గమన్నారు. జరిగిన సంఘటనను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటువంటి ఘటనలు గతంలో అనేకం జరిగాయని బాధ్యత రాహిత్యంగా మాట్లాడడం భావ్యం కాదన్నారు. ఆ సంఘటనకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు . ఈ సందర్భంగా మానవ హక్కుల మహిళలు పెద్ద ఎత్తున ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మునెమ్మ, సరస్వతి, రత్నమ్మ, శారద, శ్యామల, భూలక్ష్మి, రుక్మిణి, మణి, సుబ్రహ్మణ్యం,బుజ్జి, బాలచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపితోనే రాష్ట్రం సురక్షితం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -బంగారుపాళ్యం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్సీపి తోనే రాష్ట్రం సురక్షితంగా ఉంటుందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని టేకుమంద , తగ్గు వారిపల్లె సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష సభలకు ఎమ్మెల్యే విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఇచ్చిన హామీలను సింహభాగం నెరవేర్చిన ఘనత జగన్‌కే చెల్లిందన్నారు. ఇదివరకటి మునుపు పేదలు నిరక్షరాస్యులు సర్టిఫికెట్ల కొరకు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారని కానీ ఇప్పుడు ఆ సమస్య లేదన్నారు. కోరిన సర్టిఫికెట్లను వెనువెంటనే మంజూరు చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అనం తరం నాయకులతో కలసి లబ్ధిదారులకు వివిధ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు . ఈ కార్యక్ర మం లో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, తహసీల్దార్ బెన్నురాజ్ , ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ,రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాథ్ గౌడ్, సర్పంచులు రత్నయ్య ,వాణి ప్రియ, నాయకులు ప్రకాష్ గౌడ్ రెడ్డప్ప, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాలల పురస్కారాలకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలల పురస్కారాలు 2024 కొరకు దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, అధికారిణి నాగ శైలజ తెలిపారు. వివిధ రంగాలలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన 18 సంవత్సరం లోపు బాల బాలికల నుంచి ఈ ధరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు, సామాజిక సేవా రంగం,ధైర్య సాహసాలు, నూతన ఆవిష్కరణలు,పర్యావరణ పరి రక్షణ మరియు సాంస్కృతిక సాంప్రధాయాలు తదితర రంగాలలో ప్రతిభ కనబరచబడిన బాల బాలికలు ఆగస్టు 31వతేదీ లోపు అధికారిక ఈ క్రింది వెబ్ సైటు: https://www.awards.gov.in ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

వృక్షాలు లేకపోతే మానవ మానవుడే లేదు : డిఆర్‌డిఏపిడి

విశాలాంధ్ర -చిత్తూరు: వృక్షాలు లేకపోతే మానవ మనుగడే లేదని చిత్తూర్ డిఆర్‌డి ఎల్‌పిడి తులసి తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని టీటీడీసీ ప్రాంగణంలో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ పకృతి దేవుడు ఇచ్చిన వరమనే దీన్ని కాపాడుకోవాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. సకల జీవరాసుల మనుగడపై వృక్షాల ప్రభావం ఎంత ఉందన్నారు. నేడు వాయు జల కాలుష్యాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. పలు కారణాలతో అడుగులు నశించి పోతునడంతో వర్షాలు కూడా సక్రమంగా కురువని పరిస్థితి నెలకొంది అన్నారు. కాలుష్య ప్రభావంతో సకల జీవరాసుల జీవన ప్రమాణాలు అస్తవ్యస్తం అవుతున్నాయన్నారు. పర్యావరణాన్ని కాపాడాలంటే వృక్షాలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలన్నారు. చెట్లు లేనిదే సకల జీవరాసుల మనుగడ ఉండదన్న అక్షర సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టాలన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు 1.55 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ అధికారులు వెంకటేష్ రవి మధు సూరి సరిత జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో కీలక దస్త్రం మాయం...?

బాధ్యుడైన సీనియర్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు



విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా పరిషత్‌లో ఓ కీలకమైన రికార్డు మాయమైందని ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయం పై జెడ్పి అధికారులు సీరియస్ అయినట్లు తెలుస్తోంది.వివరాలు లోకి వెళితే...గంగాధర నెల్లూరు పంచాయతీ ఎగవవూరు గ్రామానికి చెందిన బివి మధుసూధన్ జెడ్.పి.లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు.ఆయన నియంత్రణలో ఉండే కీలక ఫైలు ఒకటి ఈ సంత్సరం జనవరి నెలలో మాయమయింది అని సమాచారం. ఈ ఫైలు చాలా ముఖ్యమైనదని ,రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థ నుంచి సచివాలయం వ్యవస్థ గా మార్చినపుడు చిత్తూరు ఉమ్మడి జిల్లా లో ఎక్కడెక్కడ సచివాలయం ఉన్నదో ఇందులో పొందుపరచిన ఫైలుగా తెలిసింది. ఈ ఫైలు అవసరమై పరిశీలించగా ఫైలు లేవని తెలుసుకొన్న జెడ్.పి ఉన్నతాధికారులు సంబంధిత సీనియర్ అసిస్టెంట్ ను ఫైలు విషయమై ప్రశ్నించగా తనకు తెలియదని బుకాయించినట్లు తెలిసింది. ఉన్నతాధి కారులతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు సమాధానం చెప్పడం తో జెడ్.పి. చైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు ఆదేశాలమేరకు ఓ ఉన్నతఅధికారి మధుసూధన్ ను విధుల నుండి సస్పెండ్ చేశారని సమాచారం. జెడ్.పి.లో జరిగే కొన్ని ఆంతరంగిక విషయాలు అధికారులకు, సిబ్బందితో చర్చలు చేసినట్లు చెబుతున్నారు. ఇంతటి తో అగక తీవ్రమైన విమర్శలు,ఆరోపణలు చేసేవాడని సమాచారం.చేసేది ఏమి లేక ఫైలు ఎక్కడుందో విషయమై జెడ్.పి. ఉన్నతాధికారులు ఎంక్వయిరీ వేశారు.కొద్దీ రోజులుగా సస్పెండ్ అయి ఇంటికే పరిమితమైన పరిస్థితి. ఈ విషయమై శుక్రవారం పాత్రికేయులు జెడ్.పి.చైర్మెన్ జి..శ్రీనివాసులు దృష్టికి తీసుకురాగా వాస్తవం అని తెలుపుతూ వివరణ ఇచ్చారు.ఇటీవల సస్పెన్షన్‌లో ఉన్న మధుసూధన్ జెడ్.పి .సి. ఈ. ఓ పి.ప్రభాకర్ రెడ్డి దగ్గరికి వెళ్ళి తాను పొరపాట్లు చేశానని,ఎంక్వయిరీ కి సహకరిస్తానని,నన్ను మన్నించండి అని రాత పూర్వకంగా రాసి అర్జి ఇవ్వడంతో మానవతా దృక్పథంతో సస్పెన్షన్ ను ఎత్తి వేస్తూ అన్నమయ్య జిల్లా వాల్మికిపురం మండల ప్రజా పరిషత్‌లో పోస్టింగ్ ఇచ్చినట్లు తనకు సి.ఈ.ఓ తెలిపారని తెలిసింది. ఫైలు విషయం తెలిసే వరకూ మధుసూధన్‌పై ఎంక్వయిరీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని చైర్మెన్ తెలిపారు .

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా పరిషత్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొందరు జిల్లా పరిషత్ కార్యాలయాన్ని అప్రతిష్ట పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది చాలా శోచనీ యమన్నారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది తమ విధులను అంకితభావంతో చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిపాలన పరంగా జిల్లా పరిషత్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని దీని దృష్టిలో ఉంచుకుని కార్యాలయ అధికారుల సిబ్బంది వ్యవహరి ంచాలన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు సక్రమంగా అందాలంటే అధికారుల సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపై జిల్లా పరిషత్ కార్యాలయ వ్యవహారాల పట్ల బురదజల్లే ప్రయత్నం చేస్తే వారిపై కఠిన చర్య తీసుకుంటామని తెలిపారు.

మొక్కలే ప్రాణ వాయువు

విశాలాంధ్ర - గంగవరం: మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళలు శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పార్వతి చంద్ర మండల పరిషత్ అధ్యక్షులు వెంకటరమణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ ,మండల విద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి ఈవో పిఆర్‌ఆర్‌డి కృష్ణమూర్తి, వ్యవసాయ అధికారి హేమలత ఏపిఎం వెలుగు నాగవేణి, మండల పరిషత్ సిబ్బంది గాయత్రి, సులోచన, రెడ్డెమ్మ, నాయకులు శ్రీరాములు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేద పండితులు రాజశేఖర్ దీక్షితులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: తిరుపతి జిల్లా రేణిగుంటలో జరిగిన బ్రాహ్మణ పురోహిత సమాఖ్య సభలలో పులిచెర్లకు చెందిన వేద పండితులు బ్రాహ్మణ పురోహిత సంఘ గౌరవ అధ్యక్షులు రాజ శేఖర్ దీక్షితులను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పురోహితులను ఆదుకునే విధ ంగా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. పురోహితుల కులవృత్తిగా గుర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలోసంఘంసభ్యులుపురోహితులు పాల్గొన్నారు.

ద్రౌపదీ అమ్మవారికి బంగారు ఆభరణం వితరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ అమ్మవారికి అమెరికా టెక్సాస్ యూనివర్సిటీలో ప్రముఖ శాస్త్రవేత, కార్వేటినగరం వాసి అయిన డాక్టర్ వుదూరు జగదీద్వరన్, రేఖ దంపతులు రూ.2. 87లక్షల విలువ చేసే (41 గ్రాములు) బంగారు. ఆభరణాన్ని ఆలయ అధ్యక్షుడు పోకల సోమనాథ్ కి అందించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత డాక్టట్ జగదీశన్ మాట్లాడుతూ పుట్టిన ఊరు. స్థానికంగా ఉన్న ఆలయాలను ఎప్పటికీ మరిచి పోకూడదని అన్నారు. గొప్ప శాస్త్రవేతగా ఎదగా దానికి తన జన్మభూమి అయిన కార్వేటినగరానికి ఎంతో రుణపడి ఉన్నాని అన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి దాతల దంప తులకు వేద పండి తులు వేద ఆశీర్వచనలు అందించారు. ఆలయ అధ్యక్షుడు దంప తులకు స్వామి వారి ప్రసాదాలను అందించారు. ఈ క్రమంలో బాగం గా దాతలను ఆలయ అధ్యక్షుడు కాలువలు కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాబురెడ్డి. క్రిష్ణమూర్తి. గ్రామస్తులు విజయకుమార్పిళ్లై, హేమాద్రి పలువురు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం: ఎంఎల్సీ

విశాలాంధ్ర - రామకుప్పం : మెక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ పిలుపు నిచ్చారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మహిళల చే మెక్కలు నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మెక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ ముందుంటారని అయితే వాటికి నీరు పోసి పరిరక్షించేందుకు బాధ్యత తీసుకుని ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు అదేవిధంగా పర్యావరణ పరిరక్షణతోనే మానవాళికి మనుగడ ఉంటుందని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం జెడ్పీటీసీ నితిన్ మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి వైస్ సర్పంచ్ ఏజాజ్ ఎంపీటీసీ తజమ్ముల్, అబ్దుల్ మరియు మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ తహసీల్దార్ మురళి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచి కాలుష్యాన్ని నివారిద్దాం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మొక్కలు విరివిగా పెంచి ప్రాణాలను హరిస్తున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు కృషి చేయాలని ఉపాధిహామీ ఏపీవో జాహ్నవి అన్నారు. శుక్రవారం మహిళా వనమహోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఎంపీడీవో మోహన మురళీ ఆధ్వర్యంలో చాకలివాని గుంట, మం డల కార్యాలయం ఆవరణంలో విరివిగా మహిళా సిబ్బంది మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మహిళా అధికారుల చేత మొక్కులు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ శేఖ రాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ, వైద్యాధికా రులు,వ్యవసాయఅధికారులు.రెవిన్యూసిబ్బందిపలువురుపాల్గొన్నారు.

నేటి మొక్కలే రేపటి తరానికి జీవనాధారం

విశాలాంధ్ర - సోమల : నేటి మొక్కలే రేపటి తరానికి జీవనాధారం అని ఏపిఎం శివ పేర్కొన్నారు గౌరవ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నుంచి సంఘంలోని ప్రతి మహిళ తప్పని సరిగా ఒక మొక్కను నాటాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమల మండలంలోని స్వయం సహాయక సభ్యులకు 2500 వివిధ రకాలైన మొక్కలను కొని స్వచ్ఛం దంగా నటించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఆ మొక్కలను సంరక్షిం చాల్సిన బాధ్యత కూడా ఆ సభ్యురాలి చూడాలని వివరించారు ఈ మొక్కలను కలిగిరి వద్దగల నర్సరీ నుంచి జామ సీతాఫలం బాదం దానిమ్మ మరియు నేరేడు వంటి పండ్ల రకాల 2500 మొక్కలను సంఘ మిత్రల సహకారంతో తీసుకు రావడం జరిగిందని వివరి ంచారు ఈ మొక్కలు అన్నిటిని వారి సొంత పొలాల వద్ద మరియు ఇంటి ఆవరణంలో నాటించడం జరిగింది. ఈ కార్యక్రమా నంత టినితో పాటు సిసిలు గంగోజి నరసింహులు పర్యవేక్షించారు.

జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలోని వల్లిగట్ల సచివాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలపై జగనన్న సురక్ష కార్యక్రమంను అధికారులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తు లను పరిశీలించారు. పరిశీలించిన అనంతరం అర్జీదారులకు ధ్రువ పత్రాలను ఉచితం గా అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్లు మండల ప్రజాప్రతినిధులు మండలఅధికారులుమరియు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

వినాయకం జీవితం నేటి తరానికి మార్గదర్శకం:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : చార్ ధాం యాత్రలో పూతలపట్టు మండలం, చిన్న బండపల్లి గ్రామానికి చెందిన వినాయకం దేశం కోసం చేసిన సేవలు మరువలేనివి ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం పూతల పట్టు మండలం, చిన్న బండపల్లి గ్రామంలో ఐటిబిపి అధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినా యకం స్మారక మందిరంలో ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం వినాయకం చేసిన సేవలను కొనియాడారు. 1985లో జన్మించిన వినాయకం ఐటిబిపి లో చేరి సేవలు అందించారు. 2013 జూన్ 25న చార్ దాం యాత్రలో పకృతి వైపరీత్యం సమయంలో విశిష్ట సేవలు అందిస్తున్న సమయం లో వినాయకం హెలికాప్టర్ ప్రమాదం లో వీరమరణం పొందారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న బంధపల్లి గ్రామానికి అన్ని సౌకర్యాల మీద దృష్టి పెట్టడం జరిగిందన్నారు. గ్రామం నందు వినాయక సేవలకు గుర్తుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్మారక చిహ్నంగా ఒక మందిరం నిర్మించడం జరిగిందని తెలిపారు. 53 ఇండో టిబెటిన్ బార్డర్ ఫోర్స్ కమాండెంట్ అమిత్ బెట్టి ఆధ్వర్యంలో నేడు వినాయక స్వగ్రాము నందు స్మారకమందిరాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినాయక తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డిప్యూటీ కమాండెంట్ ఆయుష్ దీపక్,వినాయకం తో పాటు దేశం కోసం సేవలు అందించిన కార్తిక్, పారిశ్రామికవేత్త తలుపులపల్లిబాబు రెడ్డి, తహశీల్దార్ రాజేంద్రప్రసాద్,ఎంపీడీఓ..గౌరీప్రియ,గ్రామస్థులుతదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గ్రావెల్ తరలిస్తే కఠినచర్యలు తప్పవు: ఎస్సై

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలో ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా గ్రావెల్ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై గిరి బాబు ఒక ప్రకటనలో హెచ్చరించారు. మండలంలో కొంతమంది మట్టి మాఫియా అనుమతులు లేకుండా ఎర్రబంగారం(మట్టిని) తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. విచ్చలవిడిగా మట్టి అక్రమ తరలింపు పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠినంగా చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై ప్రకటించారు. మండల ప్రజలు తమ ప్రాంతంలో ఎవరైనా మట్టి మాఫియాలు అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే తమ దృష్టికి తీసుకునిరావాలని కోరారు. అందరూ సహకరించి ఎర్రమట్టి అక్రమ రవాణాను అరికడదామని మండలప్రజ లనుకోరారు. అన్ని ప్రాంతాలలో మట్టి తరలింపు పై నిఘా పెడుతున్నట్లు తెలియజేశారు.

ఘనంగా భీమినేని చిట్టిబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జీడీ నెల్లూరు నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు,మాజీ నియోజకవర్గ బాధ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాలసముద్రం మండలంలోని రేవా రెస్టారెంట్లో నియోజక వర్గంలోని ఆరు మండలాల తెలుగు తమ్ముళ్ల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ క్రమం లో నియోజ కవర్గం పరిధిలోని వెదురుకుప్పం, గంగాధర్ నెల్లూరు, కార్వేటినగరం, పాలసముద్రం ,శ్రీరంగరాజుపురం, పెనుమూరు మండ లాల నుంచి తెలుగుదేశం పార్టీకి చెందిన పార్టీ శ్రేణులు గజమాలలు,శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భీమినేని చిట్టిబాబు నాయు డు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. వీరితోపాటు ప్రముఖ పారిశ్రామికవేత్తలు పలువురు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి ,నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్ ,బిఎం రవి, కోలా జయచంద్ర, గాలి బాబు నాయుడు, బీగాల రమేష్ ,రమ ణారెడ్డి, మోహన్‌యాదవ్,చిన్ని,శివరాం,చక్రి,మురళితదితరులుపాల్గొన్నారు.

అంతర పంటగా రాగి సాగులో అధిక దిగుబడి సాధ్యం



విశాలాంధ్ర - కార్వేటినగరం : వేరుశెనగ పంటలో అంతర పంటగా రాగి పంట సాగు చేయడం వల్ల అధిక దిగుబడి సాధించ వచ్చని మండల వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్కేబీబీపేట గ్రామంలో రైతు అంతర పంటగా రాగి సాగును పరిశీలించారు. వారి వెంట ఏఈవోలు గాయత్రి, హేమాద్రి రైతు బరోసా సిబ్బంది, రైతులు పలువురు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణతో ప్రకృతిని కాపాడుకుందాం



విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: మొక్కల సంరక్షణతోనే ప్రకృతిని కాపాడుకుందామని ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం రాయవారిపల్లె నన్నూరు వారి పల్లి పంచాయతీ పరిధిలో ప్రపంచ ప్రకృతి దినోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించినప్పుడే ప్రకృతిని కాపాడుకుంటామని అన్నారు.ప్రకృతి పరిరక్షణ మన అందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునిరత్నం ఏపీవో షౌకత్ ఆలీ,జె. ఈకృష్ణ , వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మినీ మేనిఫెస్టోపై గ్రామాల్లో ప్రచారం

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గత కొద్దిరోజులు ముందుట పార్టీ మహానాడు వేదికపై మినీ మేనిఫెస్టో ప్రకటించడం జరిగింది ఈ మేనిఫెస్టోను ప్రజలోకి తీసుకొని వెళ్లి అవగాహన కల్పించాలని సూచించడంతో నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రచార రథాన్ని ఏర్పాటుచేసి పుంగునూరు మండలంలో గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం రోజున మండలంలోని పాలెంపల్లి నల్లగుంట్లపల్లి సుగాలమిట్ట తండాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరి ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఇంటింటా మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని వాడ వాడల ప్రచారం చేయడం జరిగింది మహిళా శక్తి పేరుతో రూపొందించిన పథకాలు మహిళలకు ఎంతగానో దురాధపడి మహిళా లోకం అభివృద్ధి చెందుతుందని తెలియజేయడం జరిగింది రాష్ట్రంలో మహిళలకు గౌరవం దక్కిందంటే అది తెలుగుదేశం పార్టీతోనే దక్కిందని మహిళలంతా తెలుసుకొని రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని కోరారు బీసీలంతా రాష్ట్రవ్యాప్తంగా ఏకమై తెలుగుదేశం పార్టీ గెలిపించుకుని బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని రాబట్టుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆచూరి బాలాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాధవరెడ్డి నాయకులు కృష్ణా నాయక్ హిరా నాయక్ సీవీ రెడ్డి పోలీస్ గిరి కుమార్ భాస్కర్ రమణ బాలాజీ నాయక్ నిర్మల నాయక్ ఉపేంద్ర నాయక్ మహిళలు అనసూయమ్మ మునెమ్మ సరోజమ్మ శ్యామలమ్మ సరస్వతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాజాగారికి ధన్యవాదాలు తెలిపిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి లోని రాజా కోటలో మాజీ ఎమ్మెల్యే , ఎస్వీబీసీ చైర్మన్ , వెంకటగిరి సంస్థానాధీశులు సాయి కృష్ణ యాచేంద్ర ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియో జకవర్గ సమన్వయకర్త నేదురుమల్లిరామ్‌కుమార్ రెడ్డిమర్యాద పూర్వకంగా కలిసి పలు అం శాలపై చర్చించినారు. అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు బహిరంగ సభను జయప్రదం చేసినందుకుగాను వెంకటగిరి నియోజవర్గం ప్రజలు అం దరికీ ధన్య వాదాలు తెలియజేశారు. వెంక టగిరి శక్తిస్వరూపిణి శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండుగ చేసినందుకుగాను ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంకటగిరి నియోజకవర్గ ప్రజల అందరి తరపున వారికి ధన్యవాదాలు తెలియజేశారు .

మహాశక్తి ప్రచార రథం ప్రారంభం

విశాలాంధ్ర - వెంకటగిరి : శుక్రవారం నాడు వెంకటగిరి పట్టణము నందు పోలేరమ్మ దేవస్థానం వద్ద నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు రుద్రాక్షుల కౌసల్యమ్మ మరియు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉషా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 14వ వార్డ్, ధర్మాపురం నందు మహిళ ""మహాశక్తి""కార్యక్రమం ను మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ మరియు రాష్ట్ర కార్యదర్శి గంగోదు నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారం భించడం జరిగినది. కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ పార్టీ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు , జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, అచ్చెన్నాయుడు నాయుడు ఆదేశాలు మేరకు ఈ నాలుగు సంవత్సరాల పరిపాలనపై ప్రజల మరియు మహిళల యొక్క కష్టాలను ప్రత్యేక్షంగా చూసి పరోక్షంగా తెలుసుకొని మహా నాడు నందు మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగింది. దానిలో ముఖ్య ంగా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతిగా మహిళల కోసం """మహాశక్తి""ద్వారా ప్రజలందరికీ మేలు చేయాలని, వారిని సుఖ సంతోషాలతో ఉంచాలని అనే ఒక ముఖ్య ఉద్దేశంతో మహాశక్తి ద్వారా నాలుగు వరాలను ప్రసాదించారన్నారు.

బ్రాహ్మణ మహిళకు 30వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని బాలిరెడ్డి పాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వ ర్యంలో నాయుడు వెంకటర మణారెడ్డి దాతృత్వంతో పల్నాడు జిల్లా ఉప్పలపాడు గ్రామంలోని వేదాంతం సువర్ణ లక్ష్మికి పదివేల రూపా యలకు ఫలసరుకులు, కూరగాయలు, నిత్యావసరములు, 20వేల రూపాయల రొఖ?ం మొత్తం 30 వేల రూపాయలు సంస్థ ప్రతినిధి తిరు పతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా దీవి అనంతబాబు మాట్లాడు తూ సువర్ణ లక్ష్మి ఆరోగ్యం కోలుకొని, ఆర్థికంగా నిలదొకు క్కుకునేంత వరకు సంస్థ వ్యవస్థాపకులు రామిరెడ్డి మధు కిరణ్ రెడ్డి సౌజన్యంతో సంవత్సర కాలం పాటు ఆర్థిక చేయూతను దాతల ద్వారా అందిస్తామని చెప్పారు. కార్యక్ర మంలో బాపట్ల జిల్లా వైఖానస ప్రముఖులు పరాశరం రామాచార్యులు, దీవి పవన్ కుమార్, స్థానిక గ్రామీణ వైద్యులు నారాయణ కోదండ సత్య శ్రీనివాసచార్యులు, వెంకట రంగ రాజ్యలక్ష్మి, నారాయణంవరలక్ష్మి, లక్ష్మీనారాయణ ,పరిమళ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ శాఖ ఉద్యోగులు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి శ్రీకాళహస్తి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భ ంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ... విద్యుత్ శాఖలో ఒప్పంద, పొరుగు సేవల కింద పని చేసే ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీక రిం చాలని డిమాండుచేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల న్నారు. 1999 ఫిబ్రవరి 1 నుంచి 2004 ఆగస్టు 31వ తేదీ మధ్య ఉద్యోగంలో చేరిన వారికి ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ కు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలు చేయాలన్నారు. జేఎల్ఎం-2 ఉద్యో గులను క్రమబద్ధీకరించడంతో పాటు కారుణ్య నియామకాలు చేపట్టా లన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. స్పెషల్ పే, పర్సనల్ పే లేకుండా అందరికీ ఒకే మాస్టర్ స్కేల్ అమలు చేయాలని వారు డిమాండు చేశారు. ఉద్యోగులు, వారిపై ఆధారపడిన వారికి అపరిమిత వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని... డిస్కంలో ఉద్యోగులకు కొత్త సేవా నిబంధనలు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపు శ్రీకాళహస్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిం చనున్నట్లు ఆధ్యాత్మిక అవధూత మాసపత్రిక నిర్వాహకులు ఆనందరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆధ్యాత్మిక అవధూత మాసపత్రిక 8వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరానికి తిరుపతి నుంచి పలువురు ప్రముఖ వైద్యులు హాజరు అవుతున్నట్లు ఆనందరెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ముక్కంటికి బంగారు రుద్రాక్షమాల బహూకరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వ రస్వామికి శుక్రవారం బెంగుళూరుకు చెందిన అమృతవస్తు నిర్మా ణాల సంస్థ అధినేత రాజ సుధాకర్ అనే భక్తుడు సుమారు రూ. 5.70లక్షల విలువ చేసే రుద్రాక్షమాల బహూకరిం చారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సీసీ సుదర్శనరెడ్డి ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలి యచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మ వార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల య తనిఖీదారు సుదర్శన్ నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



తరాలు మారినా మారని బ్రతుకులు పట్టించుకోని పాలకులు,అధికారులు మండల పరిధిలోని తీపల పూడి గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక పొలాలకు వెళ్లే రైతన్నలు ఒకపక్క అవస్థలు పడుతుంటే మరోపక్క చినుకు పడితే కాలు బయటపెట్టి నడవాలి అంటే మోకాటిలోతు బురదలో నడువ ల్సివస్తుంది అంటున్న గ్రామస్తులు చివరకు చిన్నారులు చదువుకునే పాఠశాల పై స్లాబు పెచ్చులు ఊడి పడుతూ పాఠశాల ఆవరణం చినుకు పడితే అడుచు కయ్యను తలపిస్తూ బురదలో నడుచు కుంటూ పాఠశాలకి వెళ్లేవిధంగా ఉందని తీపలపూడి గ్రామం దుస్థితి ఉంది.

అభివృద్ధికి ఆమడ దూరంలో తీపలపూడి గ్రామం

తరాలు మారినా మారని బ్రతుకులు - పాలకులు ఉన్నట్టా...లేనటా..?

- అధికారులకు ఈ గ్రామ సమస్యలు కనిపించవా..?

ఎన్నో ఏళ్ల తరబడి తీపల పూడి గ్రామం మారుమూల గ్రామా లకు వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న వందలాది మంది ప్రజలు ఈ గ్రామంలో నివసిస్తున్న అధికారులు మాత్రం ఈ గ్రామ అభివృద్ధి వైపు కన్నెటి చూడకపోవడంలో ఆంతర్యం ఏమిటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

విశాలాంధ్ర - వాకాడు : రైతులు వరిపొలాల్లోకి వెళ్లాలంటే ఎలాంటి రహదారులు లేక మట్టి రోడ్డుపై పొలాల్లోకి వెళ్లి పనులు చేసుకోవాల్సి పరిస్థితి అయితే ఈ మట్టి రోడ్డు చినుకు పడితే జారుడు బల్లని తలపిస్తూ పొలాల్లోకి వెళ్లే మహిళలు, రైతులు ఈ రోడ్డుపై జారుపడుతూ ప్రయాణం సాగించాలి పొలాల్లోకి ఎరువు కట్టలు గాని నారు కట్టలు గాని తీసుకొని వెళ్ళాలి అంటే ఎద్దులు బండిలో తీసుకొని వెళ్ళాలి ఆ బురదలో ఆ మూగ జీవులు పడు తున్న బాధను చూస్తుంటే అయ్యో పాపం అనిపిస్తుంది అయినా పొలం పనులు చేసుకునేందుకు ఎద్దులను కష్టపెట్టకు తప్పదు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ గ్రామంలో మాత్రం ఒక్క టకారు సిమెంట్ కలిపి ఒక అడుగు కూడా రోడ్డు వేసిన దాఖలాలు లేవు దీంతో వర్షాకాలం ఈ మట్టి రోడ్డుపై తిరిగి కాళ్లు పుండ్లు చేసు కుని వ్యాధుల బారిన పడకతప్పదు అంతేకాక చిన్నా రులు చదువు కునే పాఠశాల పరిస్థితి మరి దయనీయ పరిస్థితిలో ఉంది. ఎప్పుడో ప్రభుత్వ నిధులతో నిర్మించిన పాఠశాల కాలం చెల్లిపై కప్పులోని వినుము తుప్పుపట్టి పెచ్చులు ఊడి పడుతూ అప్పుడ ప్పుడు విద్యార్థులు ఈ పెచ్చులు ఊడి పడడం వలన ప్రమాదాలకు గురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి తీపల పూడిలో ఉన్నది పేరుకు మాత్రమే పాఠశాల ఎలాంటి అభివృద్ధికి నోచు కోక కనీసం చుట్టుపకిరీ గోడ లేక వరండా లోనే విద్యార్థులు చదువు కుంటూ వీధికి పాఠశాలకి తేడా లేకుండా అంతా ఒకటిగానే ఉం టుంది. ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు పాఠశాలలోపలికి వెళ్ళాలి అంటే సరైన రోడ్డు లేక చినుకు పడితే పాఠశాల ముందు ఉన్న ఖాళీస్థలం వరి నాట్లు వేసే పొలాన్ని తలపిస్తూ ఉంటుంది దీంతో చదువు కునే చిన్నారులు ఈ బురదను తొక్కుకుంటూ బురద కాళ్లతోనే తరగతి గదిలోకి వెళ్లి చదువుకునే పరిస్థితి ఏర్పడు తుంది అని అధికారులు ఇకనైనా ఈ గ్రామం వైపు కన్నీటి చూసి తీపల పూడి గ్రామాన్ని అన్ని విధాల ఆదుకొని సమస్యలను పరిష్క రించా లనితీపలపూడిగ్రామస్తులుజిల్లాపాలనఅధికారిని కోరు కుంటున్నారు.

టిడిపి బీసీ సభలో మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత శ్రీ నారా లోకేష్‌బాబు ప్రజలు సమస్యలు తెలుసుకోవడానికి ,ప్రజలు తరపున పోరాడే దానికి చేపట్టిన యువగళం పాద యాత్ర నిన్నటికి 167రోజులు 21 97.1 కి.మీ చేరుకునింది. ఈ సంద ర్భంగా యువనేత శ్రీ నారా లోకేష్ ఒంగోలులో జయ హెూ బీసీ సదస్సు కార్యక్రమం ఏర్పా టు చేశారు. ఈ బీసీ కార్యక్రమంలో వెంకటగిరి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్‌యాదవ్‌గపాల్గొన్నారు.వారితోపాటువెంకటగిరినియోజక వర్గబీసీతెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలేరమ్మకు నేదురుమల్లి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి శక్తిస్వరూపిణి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండుగ చేసినందుకుగాను వెంకటగిరిలోని వెంకటగిరి శక్తిస్వరూపిణి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వ హించి ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన... ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్,తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి మునిసిపాలిటీ వార్డ్ కౌన్సిలర్లు, వెంకటగిరి నియో జకవర్గ నాయకులు, కార్యకర్తలు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పోలేరమ్మ జాతర రాష్ట్ర పండగ చేసినందుకు గాను రేపటినుండి ప్రతిరోజు ఒక్కొ క్క వార్డులో పోలేరమ్మ జాతర రాష్ట్ర పండగ చేసినందు కుగాను సంబరాలు చేసుకుంటూఅక్టోబర్‌లోజరగబోవుజాతరనువెంకటగిరినియోజవ ర్గప్రజలందరూపాల్గొనిజయప్రదంచేయాలని కోరినారు.

కొలితోట చెంచమ్మ తల్లిని దర్శించుకున్న మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా,దక్కిలి మండలంలో వెలిసివున్న శ్రీ శ్రీ శ్రీ చెంచమ్మ తల్లి అమ్మ వారిని దర్శించుకున్న వెంక టగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ అమ్మ వారిని దర్శించు కొన్ని వెంకటగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతో షాల తో బాగుండాలని కోరుకున్నారు.వారితో పాటు వెంకటగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానలు, డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

పిల్లల అక్రమ రవాణాపై అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలోని బాలికల వసతి గృహంలో శు క్రవారం న్యాయవాదులు అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. మొదట వసతి గృహంలో భోజన, వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ... తల్లి దండ్రులు తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆశయంతో చదువు కోసం వసతి గృహాల్లో చేర్చుతారన్నారు. పిల్లలు జాగ్రత్తగా వసతి గృహం నుంచి పాఠశాలకు వెళ్లాలన్నారు. చుట్టుపక్కల వారిని గమనిస్తూ ఉండాల న్నారు. ఎవరైనా అనుమానంగా ఉంటే వెంటనే వసతిగృహ వార్డెన్‌కు లేదా పాఠశాల ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. ప్రస్తుతం ఎక్కువగా పిల్లల అక్రమ రవాణా జరుగుతున్నందున జాగ్రత్తగా ఉండాల న్నారు. ఏవైనా సమస్యలు ఉంటే శ్రీకాళహస్తి న్యాయమూర్తికి అర్జీ రూపం లో తెలిపాలన్నారు. న్యాయపరమైన సలహాలు, సూచనలు కొరకు 15100కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి న్యాయ వాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్, అరుణ్, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కోకన్వీనర్‌గా గాలి

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి పార్లమెంట్ నియోజవర్గం కిసాన్ మోర్చా అధ్యక్షులుగా గాలి ప్రకాష్ నాయుడుని భారతీయ జనతా కిసాన్ మోర్చా కౌలు రైతుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించారు. శు క్రవారం ఆ మేరకు రాష్ట్ర అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందించారు. బీజేపీసిద్ధాంతాలకు, ఆదర్శాలకు పునరంకితమై నిజా యితీగా పనిచేయాలని ఆయన సూచించారు. బీజేపీ నాయకులు, స్నేహితులు ప్రకాష్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.

చెంగాలమ్మ జాతర

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిక:- మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నీర్పాకోట గ్రామంలో శుక్రవారం నుండి జాతర సందడి మొదలయ్యాయి, ప్రతి ఏడాది చెంగాలమ్మ జాతర ఉత్స వాలను ధర్మకర్తలు ఆరణి విద్యానాథరెడ్డి, ప్రతిమా రెడ్డి లు గ్రామస్తుల ఐక్యమత్యంతో జాతర సందడి నెలకొన్నది. విద్యుత్ దీపాలంకరణతో చెంగాలమ్మ పరమేశ్వరి బొమ్మను ఏర్పాటు చేశారు, సుమారు కిలోమీ టర్లు పొడవుతో విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేశారు, మాతమ్మల నృత్యాలు, దేవస్థానం లోగిట కొలుపు బొమ్మ రంగు ముగ్గుతో చిత్రించారు, యువకులు ఉత్సాహంతో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు, ఈ జాతర మూడు రోజులు పాటు జరుగుతుంది.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

ఏపీ ట్రిపుల్ ఐటీల్లో 751 సీట్లు ఖాళీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్రంలోని నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం, ఇడుపులపాయ ప్రాంతాల్లో గల ట్రిపుల్ ఐటీల్లో 751 ఖాళీలు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. నాలుగు ట్రిపుల్ ఐటీల్లో కలసి ఓపెన్ కేటగిరి (ఓసీ) 367, బీసీ-ఏ 36, బీసీ-బి 62, బీసీ-సి 14, బీసీ-డి 36, బీసీ-ఈ 34,ఎస్సీ 94, ఎస్టీ 41, ఈడబ్ల్యూఎస్ 67 వంతున సీట్లు ఖాళీగా ఉన్నాయి. క్యాంపస్ ల వారీగా పరిశీలిస్తే... నూజివీడులో 125, ఒంగోలులో 262, శ్రీకాకుళంలో 181, ఇడుపులపాయలో 183 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా ప్రత్యేక కేటగిరిలో మొత్తం 14 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఓపెన్ కేటగిరి (ఓసీ) 09, బీసీ-డి 2, ఎస్సీ 3 ఖాళీలు ఉన్నాయి. వీటి భర్తీ కోసం వచ్చే నెల 9,10వ తేదీల్లో నూజివీడులో గల ట్రిపుల్ ఐటీలో రెండవ విడత కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులు నిర్ణయిం చారు. రెండవ విడత కౌన్సిలింగ్ కు రిజిస్టరు చేసుకోవడానికి వచ్చే నెల 1వ తేదీ వరకు గడువు విధించారు. అదే నెల 4వ తేదీన రెండవ విడత కౌన్సిలింగ్ కు ఎంపికైన వారి జాబితా ప్రకటిస్తారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికై క్యాంపస్ మారాలని ఉన్న విద్యార్థులు మాత్రమే రిజిస్టరు చేసుకునే అవకాశం కల్పించారు. ట్రిపుల్ ఐటీకి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి అవకాశం లేదు. మొదటి విడత కోసం దరఖాస్తు చేసుకున్న వారిలోనే మెరిట్ ఆధారంగా రెండవ జాబితా విడుదల చేస్తారు.

వీఎస్ఆర్‌లో స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు 2వ పట్టణ పరిధిలోని విఎస్ఆర్ పాఠశాలలో శుక్రవారం స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. విద్యా ర్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ బాలకృష్ణంరాజు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే స్నేహం విలువను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాం డెంట్ అన్నపూర్ణ, ప్రిన్సిపల్ శాంత కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : మహాశక్తి చైతన్య రథంతో గ్రామ గ్రామానికి వెళ్లి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో ప్రజలకు అవగాహన కల్పించాలని గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాశక్తి చైతన్య రథాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా కష్టపడి తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. కేంద్ర పార్టీ కమిటీ నిర్ణయించిన మేరకు మహాశక్తి చైతన్య రథంతో గ్రామాల్లోని మహిళలను చైతన్యపరిచి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే విధంగా పనిచేయాలని పార్టీ శ్రేణులను విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ప్రతిరోజు ఒక గ్రామానికి వెళ్లి ఆ గ్రామంలో మహిళలతో రచ్చబండ ఏర్పాటు చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలు సుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించే విధంగా చర్యలు తుసుకుం టామన్నారు. ప్రధానంగా మహిళలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన తెలుగు మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, గణపర్తి కిషోర్ నాయుడు, బిల్లు చెంచురామయ్య, తాతపూడి ఇజ్రాయిల్ కుమార్, గుండాల లీలావతి, మట్టం శ్రావణి, లీలావతి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

నూతన వేతనాలను వెంటనే చెల్లించాలి: ట్రాన్స్ కో ఈఈ

నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర - గూడూరు : సంవత్సరం కాలంగా రావాల్సిన నూతన వేతనాలను విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాలని జేఏసీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇస్మాయిల్ తెలి పారు. శుక్రవారం గూడూరు పట్టణ పరిధిలోని నెల్లటూరు గ్రామ డివిజనల్ విద్యుత్ శాఖ కార్యాల యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇస్మాయిల్ మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన హక్కులను సాధించుకునేందుకు నిరసన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నా మన్నా రు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతు న్నామన్నారు. విద్యుత్‌శాఖలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు నిరంతరాయంగా ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నారని వారి హక్కులను వారికి సంపూర్ణంగా కలిగించాలని కోరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ పంట సాగులో మెలకువలు పాటించండి

విశాలాంధ్ర - పాకాల : వేరుశనగ పంట సాగులో రైతులు మెలకువలు పాటించాలని మండల వ్యవ సాయ శాఖాధికారిణి పుష్పావతి తెలిపారు. శుక్రవారం పాకాల మండలంలోని కే వడ్డేపల్లి కేంద్రంలో ఏవో పుష్పావతి ఆధ్వ ర్యంలో మండల స్థాయి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేరుశనగ పంట సాగులో ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచే విధానాలపై రైతులకు అవగా హన కల్పించారు.పంటసాగులోరైతులు చేస్తున్న తప్పులను తెలియజేసి తగిన మెలకువలను నేర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవ సాయ సహాయకుడు కౌశిక్ ,వాలంటీర్లు , రైతులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి

- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిం చాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన ఏర్పేడు మండలం కాత్రకాయలగుంట గ్రామంలో పర్యటించారు. కాత్రకాయలగుంట వాసులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించారు. మహానాడులో చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను గురించి వివరించారు. టీడీపీని గెలిపిస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫారమ్ నెం. URC-2

పార్ట్ Iof చాప్టర్ కింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటన ఇస్తున్న ప్రకటన చట్టంలోని XXI (కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(బి) మరియు కంపెనీల 4(1) నిబంధన (రిజిస్టర్ చేయడానికి అధీకృత) రూల్స్, 2014)

1. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్లోని రిజిస్ట్రార్కు M/s ఒక దరఖాస్తు చేయబడ్డాయని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. 2nd UNIVERSE COM కంపెనీల చట్టం 2013లోని XXI అధ్యాయం యొక్క పార్ట్ 1 కింద భాగస్వామ్య సంస్థ, షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీగా నమోదు చేయబడవచ్చు.

2. కంపెనీ యొక్క **Principal Objects** వస్తువులు క్రింది ఉన్నాయి M/s. 2nd UNIVERSE COM (భాగస్వామ్య సంస్థ) నడుస్తున్న వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడానికి సహోద్యోగ స్థలాలు మరియు సంబంధిత సేవలను అందించే వ్యాపారానికి సంబంధించినది, ఇందులో షేర్డ్ ఆఫీస్ స్పేస్లు, వర్క్ స్టేషన్లు, మీటింగ్ రూమ్ లు మరియు వ్యాపార సహాయక సేవలను అందించడంతోపాటు వ్యక్తులు, వ్యవస్థాపకులు, స్టార్టప్ల మధ్య నెట్ వర్కింగ్ మరియు సహకారాన్ని సులభతరం చేయడంతో సహా పరిమితం కాకుండా. కమ్యూనిటీ-ఆధారిత సహోద్యోగ వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఫ్రీలాన్సర్లు మరియు వ్యాపారాలు.

3. ప్రతిపాదిత సంస్థ యొక్క అసోసియేషన్ యొక్క ముసాయిదా మెమోరాండం మరియు అసోసియేషన్ కథనాల కాపీని 2వ అంతస్తు, 7-43-46, వెంకటాద్రి ప్లాజా, మంగళం, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507, భారతదేశం వద్ద ఉన్న కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు.

4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, IMT మనేసర్, జిల్లా గుర్గావ్, పిన్ కోడ్- 122050లోని రిజిస్ట్రార్కు ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని నోటీసు ఇవ్వబడింది. దాని నమోదిత కార్యాలయంలో కంపెనీకి కాపీతో.

తిరుపతిలో ఈ జూలై 11, 2023 తేదీ.

M/s 2nd UNIVERSE COM కోసం.

Sd/- నరేంద్ర కుమార్ కావేటి భాగస్వామి | Sd/- రామి రెడ్డి పుతీ భాగస్వామి

మాస్టర్ రోడ్స్ ప్లాన్ యూనివర్సిటీలో అవసరం లేదు

హాస్టల్లో వాటర్ సమస్యను తీర్చండి - ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ వాతావరణాన్ని కలుషితం చేయకండి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక తిరుపతి లోని ఎస్వి యూనివర్సిటీ వీసి రాజా రెడ్డి గారికి ఏఐఎస్ఎఫ్ అద్వర్యం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సంద ర్భం గా జిల్లా కార్యదర్శి బండి చలపతి, సాయి కుమార్ మాట్లాడుతూ ఎస్వి యూనివ ర్సిటీలో నుంచి "జూ పార్క్" రోడ్డును కలుపుతూ నగరపాలక సంస్థ అధికారులు 100,80 అడుగుల రోడ్ల ప్రతిపాదనలపై పోలీసు, ఎస్వీ యూనివర్సిటీ,టీటీడీ ఉన్నతాధికారుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి, విద్యార్థి సంఘ నాయ కులతో, సెనెట్ మెంబెర్స్‌తో చర్చించి,సాధ్యసాధ్యాలు పరిశీలించి విద్యార్థిని విద్యా ర్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోకుండా, కేవలం అధికార పార్టీ వ్యక్తుల సొంత ప్రయోజనం కోసం దేవస్థానం డబ్బులు దుర్వినియోగం చేయడానికి కక్కృతి పడి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, దీనికి యూనివర్సిటీ ఉన్నత అధికారులు కూడా మాస్టర్ ప్లాన్ ఒప్పుకోవాడానికి రెండు కోట్ల రూపాయిలు ముడుపులు ముట్టినట్లు తమకు సమాచారం ఉందన్నారు.శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు విద్యను అందిం చింది. అనేకమంది టీచింగ్, నాన్ టీచింగ్,ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగస్తులతోపాటు లేడీస్,జెంట్స్ హాస్టల్స్, ఉద్యోగస్తుల క్వార్టర్స్ హెల్త్ సెంటర్ లు వున్నాయి, ఈ రోడ్ల నిర్మాణం జరిగితే పూర్తిగా యూనివర్సిటీ కల్మషితం అవుతుందని, బయట వ్యక్తులు రావడం వల్ల అమ్మాయిలుక రక్షణ కర్వువుతుందన్నారు.ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ పచ్చటి చెట్లతో,సౌండ్ పొల్యూషన్ లేకుండా ఎందరో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మన రాష్ట్రంతో పాటు దేశ విదేశాలలో అత్యున్నతమైనటువంటి స్థానాలను అధిరోహించి ఎస్ వి యూనివర్సిటీ పరపతిని పెంచిందన్నారు.ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ నుంచి జూపార్క్ రోడ్డు కలుపుతూ పెద్ద రోడ్లు వేస్తే ప్రైవేట్ హెవీ వెహికల్స్,టూ వీలర్స్, ఆటోలు క్యాంపస్‌లోకి వస్తాయి ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ మొత్తం శబ్ద కాలుష్యంతో విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుంద న్నారు. క్యాంపస్ లో లేడీస్ హాస్టల్స్ వున్నా యి బయటి వ్యక్తులు, ఆకతాయిలు ప్రైవేట్ వాహనాలతో క్యాంపస్ లోకి ప్రవేశించి జరగరాని సంఘటనలు జరిగితే క్షణాలలో జూ పార్క్ రోడ్డు ద్వారా ఊరు దాటే ప్రమాదం ఉంది మహి ళలకు రక్షణ కరువవుతుందన్నారు, క్యాంపస్ లోకి భారీ వాహ నాల రాకపోకలతో యాక్సి డెంట్లు జరిగే ప్రమాదం ఉంది,యూనివర్సిటీ అధికారులు నివారించడం కష్టతరమవు తుంది, తిరుపతి అభివృద్ధిలో భాగంగా టీటీడీ,నగరపాలక సంస్థకు ప్రజలు చెల్లిస్తున్న పన్నుల సహకా రంతో ఫ్లైఓవర్, మాస్టర్ ప్లాన్ రోడ్లు,రోడ్ల విస్తరణ,ఫ్రీ లెఫ్ట్ పనులతో నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశ మనం కలిగిస్తున్నార,ఎస్ వియూ క్యాంపస్‌లో పెద్ద రోడ్ల నిర్మాణం చేపడితే ఫుట్ పాత్ లపై తోపుడు బండ్లు, టీ,టిఫిన్ సెంటర్లు,పానీ పూరి బండ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తాయిన్నారు.ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ అధ్య క్షులు సుందర్, నవీన్, వినయ్,చంద్ర నాయక్, శంకర్, ప్రసాద్, తేజ, వేణు, వెంకీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.